RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 73 సోమవారం 27 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు

## టెర్రరిస్టులతో సమానం



ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్

తాగి బండి నడిపేవారు టెర్రరిస్టులతో సమానం అన్న సజ్జనార్

20 మంది మృతికి కారణమైన కర్నూలు బస్సు ప్రమాదంపై తీవ్ర స్పందన

తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్లే ఘోరం జరిగిందని వెల్లడి

హైదరాబాద్‌లో డ్రంక్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలు

పట్టుబడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ఇది పొరపాటు కాదు.. జీవితాలను నాశనం చేసే నేరమన్న సజ్జనార్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డి టూర్ షెడ్యూల్ ఖరారు
- జూబ్లీహిల్స్‌లో రెండు విడతల్లో సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలు ఉంటాయన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం
- తమ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్‌లో 70 శాతం సంక్షేమ పథకాలు అందాయని ఉద్ఘాటించారు
- బీజేపీ ఎంతసేపటికీ మతం పేరుతో ఓట్లు అడగటం తప్పా హైదరాబాద్ అభివృద్ధికి ఏం చేసిందన్న మహేష్ కుమార్ గౌడ్



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో భారీ బహిరంగ సభ, నాలుగు రోడ్డు షోలకు రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 28వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహణకు కాంగ్రెస్ హై కమాండ్ ప్రణాళిక రూపొందించింది. ఈ నెల 30, 31వ తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు షో నిర్వహించనున్నారు. నవంబర్ 4, 5వ తేదీల్లో మరో విడత రోడ్డు షోలో పాల్గొననున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

**రెండు విడతల్లో సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలు: మహేష్ గౌడ్**

జూబ్లీహిల్స్‌లో రెండు విడతల్లో సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలు ఉంటాయని

- మిగతా 2 లో

## గోవులను మతంతో ముడిపెట్టడం సరికాదు



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

గోపరిరక్షణను చాలా రాష్ట్రాలు ప్రోత్సహిస్తున్నాయని

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

పలు రాష్ట్రాలు గోపరిరక్షణ సబ్సిడీలు అందిస్తున్నాయని

కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు

హైదరాబాద్‌లోని గోసేవ తెలంగాణ విభాగం

ఆధ్వర్యంలో గో విజ్ఞాన అవార్డుల ప్రధానోత్సవ

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## ఆత్మరక్షణ కోసం రెండు రౌండ్లు కాల్పులు జరిపిన డీసీపీ

డీసీపీ చైతన్యపై కత్తితో దాడి చేసిన క్రిమినల్

హైదరాబాద్‌లో డీసీపీ చైతన్యపై కత్తితో దాడి చేసిన దొంగ

నిందితుడు పాత నేరస్థుడు ఒమర్ అన్సారీగా గుర్తింపు

ఆత్మరక్షణ కోసం రెండు రౌండ్లు కాల్పులు జరిపిన డీసీపీ

కడుపు, చేతిలోకి దూసుకెళ్లిన బుల్లెట్లు.. నిందితుడి పరిస్థితి విషమం

ఒమర్‌పై గతంలోనే 20 కేసులు, రెండుసార్లు పీడీ యాక్టులు

చాదర్‌ఘాట్ వద్ద సెల్ ఫోన్ దొంగతనం అడ్డుకోబోగా ఘటన



## బాపట్ల రైల్వే స్టేషన్‌లో 21 కేజీల గంజాయి పట్టివేత



పూరి - తిరుపతి ట్రైన్ లో అక్రమంగా గంజాయి తరలింపు

బాపట్ల రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేసిన ఈగల్, ఆర్పీఎఫ్ సిబ్బంది

ఒడిశాకు చెందిన ప్రకాశ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నిజాం పాలనపై పోరాటం చేసిన తెలంగాణ

## పోరాట వీరుడు కొమురం భీం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- అత్యంత క్రూరంగా నిజాం పాలన
- కొమురం భీం వీరత్వం గురించి తెలుసుకోవాల్సిందే
- 127వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని
- కొమురం భీం, బిర్సా ముండాకు నివాళులు అర్పించిన ప్రధాని మోదీ
- నిజాం పాలనపై తెలంగాణ పోరాట వీరుడు కొమురం భీం చేసిన పోరాటాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు



నిజాం పాలనపై తెలంగాణ పోరాట వీరుడు కొమురం భీం చేసిన పోరాటాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. 127వ మన్ కీ బాత్‌లో మాట్లాడిన ప్రధాని, కొమురం భీంకు నివాళులు అర్పించారు. ఆపరేషన్ సిందూర్, నక్సలిజం నిర్మూలన కోసం తీసుకున్న చర్యల కారణంగా ఈ ఏడాది పండుగలు మరింత ఉత్సాహంగా మారాయని మోదీ పేర్కొన్నారు. జీఎస్‌టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు.‘భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్ పాలకులు అన్ని దోపిడీ మార్గాలను వాడారు. ఆ సమయంలో దేశభక్తి గల హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగా ఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. నిజాం పాలన అత్యంత

- మిగతా 2 లో

## మూడు రోజులు తీవ్ర గాలులు అత్యంత భారీ వర్షాలు

- రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత
- రాష్ట్రానికి పొంచి ఉన్న 'మొంథా' తుపాను ప్రమాదం
- విపత్తుల నివారణపై మంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష
- ఈ నెల 27, 28, 29 తేదీల్లో అత్యంత భారీ వర్షాల సూచన
- అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక జారీ





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ‘మొంథా’ తుపాను ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను సన్నద్ధతపై రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

- మిగతా 2 లో

# మొంథా తుఫాన్

# అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం
- 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- 28వ తేదీ ఉదయానికి వాయుగుండం తీవ్రమైన తుఫానుగా మార్పు
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దని సూచన
- రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆర్డర్
- ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు
- ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి




ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుఫాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- మిగతా 2 లో

ఫేక్ ప్రచారాలు చేసేవారిపై

# చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్
- పక్క రాష్ట్రం వీడియోను అరకులో జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- గతంలోనే ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిజాలు వెల్లడించామన్న మంత్రి
- అది రాజకీయ పార్టీనా లేక నేరగాళ్ల ముఠానా అని ఘాటు వ్యాఖ్య
- ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని నారా లోకేశ్ సూచన



ఓ అంశంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పొరుగు రాష్ట్రంలోని ఒక గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోను, తాజాగా అరకులో జరిగినట్లు చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే శక్తులు సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన ‘ఎక్స్’ ద్వారా హెచ్చరించారు.“తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం చేద్దామనుకుంటున్న ‘బ్లూ బ్యాచ్’ సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు. పక్క రాష్ట్రంలో ఒక గురుకుల పాఠశాలలో

- మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 27 - 10 - 2025

# సంపాదకీయం

## డెత్ ట్రావెల్స్



గాల్లో తేలుతున్నదో... రోడ్డుపై ఉరకలెత్తుతున్నదో తెలియనంత పెనువేగంతో దూసుకు పోయే ట్రావెల్స్ బస్సు శుక్రవారం వేకువజామున కర్నూలు సమీపాన ప్రమాదంలో చిక్కుకుని 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఇటీవల ఈ రకం బస్సులు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నాయి. పదిరోజుల క్రితం రాజస్థాన్‌లో కూడా ఇలాంటి బస్సే తగలబడి 20 మంది మరణించారు. ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో తాజా ప్రమాదం జరిగిందంటున్నారు. చూడటానికి భారీగా కనిపిస్తూ మెరిసే అద్దాలతో, సకల హంగులతో, స్లీపర్ కోచ్‌లుగా ఉండే ఈ బస్సులు తక్కువ వ్యవధిలో గమ్యాన్ని చేరుస్తా యని ఆశిస్తారు. అంత వేగంతో పోవటానికి అవసరమైన ఏర్పాట్లున్నాయో లేదో ఎవరూ గమనించుకోలేరు. ఇవి రోడ్డెక్కింది మొదలుకొని పాదచారుల నుంచి వాహనదారుల వరకూ అందరినీ హడలెత్తిస్తాయి. డిజైన్ రీత్యా చూసినా, బస్సు అంతర్నిర్మాణంఅందంగా కనబడటానికి వాడే మెటీరియల్ గమనించినా అవి ఏమాత్రం సురక్షితం కాదని తెలిసిపోతుంది. సీట్ల మధ్య తక్కువ స్థలం ఉండటంవల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులకు తప్పుకునే వ్యవధి ఉండదు.ఇవి ఎక్కువగా రాత్రివేళల్లో వెళ్తుంటాయి కాబట్టి ప్రయాణికులు నిద్రలోకి జారుకుంటారు. మెలకువ వచ్చి ఏదో జరిగిందనిగుర్తించేలోపే మంటలు చుట్టుముడతాయి. కనీసం పక్కవారిని అప్రమత్తం చేయటం మాట అటుంచి, గమనించినవారు తప్పుకోవటమే అసాధ్యమవుతుంది. గందరగోళం ఏర్పడి తోపులాట చోటుచేసుకుంటుంది. ఇక సురక్షితంగా బయటపడేదెక్కడ? సుదూర ప్రయాణాల్లో డ్రైవర్లకు తగిన విశ్రాంతికి సమయం చిక్కకపోతే, అలసటకు లోనయితే కునుకుతీసే ప్రమాదం ఉంటుంది. రాత్రివేళ ప్రమాదాలకు ఇదొక కారణం.దానికితోడు బస్సు లోపల సర్వసాధారణంగా బెర్త్‌ల కోసం వాడే ఫైబర్, రెగ్జిన్, తెరల కోసం ఉపయోగించే పాలియెస్టర్, సిల్క్ వగైరాలు మండే స్వభావం ఉండేవి. చిన్న నిప్పురవ్వ చాలు... సెకన్ల వ్యవధిలో భగ్గున మండటానికి! నిప్పంటుకున్నప్పుడు కేబుళ్లు దగ్ధమై ఎమర్జెన్సీ డోర్‌లు సైతం మొరాయిస్తాయి. అదృష్టవశాత్తూ తెరుచుకునే సందర్భా లున్నా కనీసం 8,9 అడుగుల ఎత్తులో స్లీపర్‌లపై ఉన్నవారు వాటివద్దకు చేరుకోవటం అయ్యే పనేనా? అద్దాలైనా అంత సులభంగా బద్దలుకావు. ఇవన్నీ ముప్పును మరింత పెంచేవే. ఈ రకం బస్సుల సంక్లిష్ట నిర్మాణం వల్ల ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు బయటి వారు సాయపడాలన్నా అసాధ్యమే.రోడ్డు ప్రమాదాలు సహజంగా జరిగేవికాదని, మనుషుల తప్పిదాల వల్లా, నిర్లక్ష్యంవల్లా అవి చోటుచేసుకుంటాయని గతంలో ఫార్ములా వన్ ఛాంపియన్‌షిప్ గెలిచిన వ్యాపారి మారియో గాబ్రియెల్ అన్నారు. తాజా ప్రమాదం విషయంలో కూడా అది అక్షరాలా నిజం. స్లీపర్ బస్సులు సాధారణంగా ఏసీ సదుపాయంతో ఉంటాయి. సాధారణ బస్సులతో పోలిస్తే ఈ బస్సుల్లో అధిక విద్యుత్ అవసరమవుతుంది. ఏసీని కనీసం 24 డిగ్రీల వద్ద ఉంచాలి.కానీ అంతకన్నా తగ్గిస్తే చల్లదనం పెరగొచ్చుగానీ దానివల్ల విద్యుత్ వినియోగం ఎక్కువవుతుంది. ఆ మేరకు కేబుళ్లపై ఒత్తిడి పెరిగి అవి త్వరగా వేడెక్కుతాయి. కంప్రెసర్ గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. దానికి మధ్యమధ్యలో విరామం ఇవ్వకపోతే పనితీరు దెబ్బతింటుంది. వీటన్నిటినీ ఎప్పటికప్పుడు తనిఖీ చేసు కుంటూ అవసరాన్నిబట్టి మారుస్తుండాలి. లేనట్టయితే షార్ట్ సర్క్యూట్‌కు దారితీస్తుంది. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చేవారు వీటిని నిశితంగా గమనిస్తున్నారా?ప్రమాదానికి లోనయిన బస్సు ఫిట్‌నెస్ బాగానే ఉందని రవాణా అధికారులు చెబుతున్నారు. అందులోని నిజానిజాల సంగతటుంచి అంతటి పెనువేగంతో వెళ్లేందుకు అనువుగా మన రోడ్లు ఉంటున్నాయా? అధిక వేగంతో పోయే వాహనాలను నడిపేవారి సామర్థ్యాన్ని కొలిచేందుకు విడిగా పరీక్షలుంటున్నాయా? ఎంతో చురుగ్గా ఉండేవారు చోదకులుగా ఉంటే క్లిష్ట సమయాల్లో తక్షణం స్పందించగలుగుతారు. లేనట్టయితే పెను ప్రమాదాలకు కారణమవుతారు. అసలు ఈ మాదిరి బస్సులపై రెండు దశాబ్దాల క్రితంనుంచే చైనా, జర్మనీ వంటి దేశాల్లో నిషేధం అమలవుతోంది. మన దేశం కూడా ఆ దిశగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనట్టే ఉంది.

## ఫేక్ ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం

**మొదటిపేజీ తరువాయి** – 2023 నాటి పరిస్థితికి సంబంధించిన ఒక వీడియోను తాజాగా అరకులో జరిగినట్లు ఒక కథనం రాసి వైసీపీ అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.ఇదే వార్తపై, ఇదే వీడియో పై రాష్ట్ర ప్రభుత్వం తరపున 'ఫ్యాక్ట్ చెక్' లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినా కూడా కొద్ది రోజులు ఊరుకుని మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఇలా తరచూ నేరాలకు పాల్పడేవారిని 'హ్యాబిచ్యువల్ అఫెండర్స్' (నేరాలు చేయడానికి అలవాటు పడ్డవారు) అంటారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా, లేక హ్యాబిచ్యువల్ అఫెండర్స్ ముఠానా అనే అనుమానం వస్తున్నది. ఈ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు ఎవరూ కూడా నమ్మవద్దు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను వారిని కోరుతున్నాను" అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

## మూడు రోజులు తీవ్ర గాలులు అత్యంత భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి** – విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్, రాబోయే 'మొంథా' తుపాను గమనం, తీవ్రత, దానివల్ల ప్రభావితమయ్యే జిల్లాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంసిద్ధంగా ఉండాలని మంత్రి అనిత ఆదేశించారు.ముఖ్యంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో రాష్ట్రంలో తీవ్రమైన గాలులతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. తీర ప్రాంత ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి" అని మంత్రి అనిత స్పష్టం చేశారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి, సురక్షితంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## బాపట్ల రైల్వే స్టేషన్‌లో 21 కేజీల గంజాయి పట్టివేత

**మొదటిపేజీ తరువాయి** – ట్రైన్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు బాపట్ల రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. పూరి - తిరుపతి రైలులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు, బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద ఈగల్, ఆర్‌పీఎఫ్ టీమ్‌లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 21 కేజీల గంజాయి పట్టుబడింది.ప్రాథమిక విచారణలో ప్రకాశ్ అనే వ్యక్తి ఒడిశాలోని బరంపూర్ నుంచి కేరళకు ఈ గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నారు.రైల్వే స్టేషన్లలో క్రమం తప్పకుండా తనిఖీలు కొనసాగిస్తామని, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఈగల్ టీమ్ అధికారులు హెచ్చరించారు.

# మొంథా తుఫాన్....అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం


**మొదటిపేజీ తరువాయి** – అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 28వ తేదీ ఉదయానికి వాయుగుండం తీవ్రమైన తుపానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాను వాడుకోవాలి..**

మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుపాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుపాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం వేగంగా చేరవేయాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

**రంగంలోకి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు**

తీర జిల్లాలలో ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి.. తుపాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.




**విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగవద్దు**

రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎమర్జెన్సీ వాహనాలు సిద్ధం**

తుపాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

**సముద్రంలోని పడవలను వెనక్కి పిలిపించాలి**

పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుపాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని.. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

## నిజాం పాలనపై పోరాటం చేసిన తెలంగాణ పోరాట వీరుడు కొమురం భీం

**మొదటిపేజీ తరువాయి** – క్రూరంగా ఉండేది. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనాతీతం. ప్రజల భూములను స్వాధీనం చేసుకున్నారు. భారీగా పన్నులు విధించారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తే వారి చేతులను నరికివేశారు. అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. అతడి పేరు చెప్పబోయే ముందు, ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే భావించే కాలంలో ఆ కుర్రాడు నిజాం అధికారి సిద్ధిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అమచివేతకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో ఆ యువకుడు సిద్ధిఖీని మట్టుబెట్టాడు. అరెస్టును కూడా తప్పించుకున్నాడు. అక్కడి నుంచి అతడు అసోంకు చేరుకున్నాడు. ఆ యువ వీరుడి పేరు కొమురం భీం' అని ప్రధాని మోదీ తెలిపారు.అక్టోబర్ 22న కొమురం భీం జయంతిని నిర్వహించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్లే బతికినా, ప్రజలపై చెరగని ముద్ర వేశారని చెప్పారు. నిజాంకు చాలా కాలంపాటు సవాలుగా నిలిచారని తెలిపారు. 1940లో నిజాం సైనికులు ఆయన్ను హత్య చేశారని అన్నారు. ఆయన గురించి తెలుసుకునేందుకు యువత వీలైనంత ప్రయత్నించాలని కోరుతున్నాని ప్రధాని మోదీ వెల్లడించారు. మరో ప్రముఖ గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా గురించి ప్రధాని మోదీ గుర్తు చేశారు. స్వాతంత్ర్యం, గిరిజన సమాజ హక్కుల



కోసం ఆయన చేసిన పోరాటం గురించి కొనియాడారు.జీఎస్టీ సంస్కరణలు దేశంలోని అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ పండుగల సీజన్‌లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని మోదీ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో అంబికాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికిసేవలందిస్తోందని ప్రధాని కొనియాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి అక్కడ ఉచితంగా ఆహారం తినొచ్చని చెప్పారు.

## ఆత్మరక్షణ కోసం రెండు రౌండ్లు కాల్పులు జరిపిన డీసీపీ

**మొదటిపేజీ తరువాయి** – హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్‌పై కత్తితో దాడి చేసిన దొంగను పాత నేరస్తుడు ఒమర్ అన్సారీగా గుర్తించారు. దొంగతనాన్ని అడ్డుకోబోయిన డీసీపీపైనే అతడు దాడికి తెగబడటంతో, అధికారి ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నిందితుడి పరిస్థితి విషమంగా ఉంది. నగరంలో శాంతిభద్రతల పరిస్థితికి ఈ ఘటన అద్దం పడుతోంది.వివరాల్లోకి వెళ్తే, చాదర్‌ఘాట్ విక్టోరియా గ్రౌండ్ వద్ద ఆటోలో ప్రయాణిస్తున్న వారి నుంచి ఇద్దరు దొంగలు సెల్ ఫోన్లు లాక్కోవడానికి ప్రయత్నించారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న డీసీపీ చైతన్య కుమార్ ఇది గమనించి, వెంటనే తన గన్‌మెన్‌ను వారి వద్దకు పంపారు. అయితే, దొంగల్లో ఒకడైన ఒమర్ అన్సారీ గన్‌మెన్‌పై కత్తితో దాడికి యత్నించాడు.వెంటనే స్పందించిన డీసీపీ చైతన్య కుమార్ అడ్డుకోగా, నిందితుడు ఆయన్ను పక్కకు తోసేసి, ఆయనపై కూడా కత్తితో దాడి చేసేందుకు ముందుకొచ్చాడు. ఈ అనూహ్య పరిణామంతో అప్రమత్తమైన డీసీపీ, తన సర్వీస్ రివాల్వర్‌తో ఒమర్‌పై రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ చేతికి, మరొకటి కడుపులోకి దూసుకెళ్లడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.పోలీసుల విచారణలో నిందితుడు ఒమర్ అన్సారీ ఒక పాత నేరస్థుడని తేలింది. అతనిపై ఇప్పటికే నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 20కి పైగా కేసులు నమోదయ్యాయి. గతంలో రెండుసార్లు పీడీ యాక్ట్ కూడా ప్రయోగించారు. ఉన్నతాధికారిపైనే దాడికి తెగబడటం నగరంలో కలకలం రేపింది.





## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**మొదటిపేజీ తరువాయి** – టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఢిల్లీ వేదికగా మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తమ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్‌లో 70 శాతం సంక్షేమ పథకాలు అందాయని ఉద్ఘాటించారు. బీజేపీ ఎంతసేపటికీ మతం పేరుతో ఓట్లు అడగటం తప్పా హైదరాబాద్ అభివృద్ధికి ఏం చేసిందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ డెవలప్‌మెంట్‌కి చేసింది ఏమీ లేదని విమర్శించారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఏఐసీసీ దృష్టిలో తనతో సహా ఇతర నేతలు అందరూ ఉన్నట్లేనని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ హై కమాండ్ అన్ని విషయాలను చూస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ లాగా వ్యక్తుల జీవితాల్లోకి తాము తొంగి చూడమని తెలిపారు. మాగంటి గోపీనాథ్ కుటుంబ విషయం.. వారి వ్యక్తిగత అంశమని.. వాటితో తమకు సంబంధం ఏముందని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

## మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం



**మొదటిపేజీ తరువాయి** – హైదరాబాద్: మద్యం సేవించి వాహనాలు నడిపేవారు టెర్రరిస్టులతో సమానమని సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై వారి చర్యలు ఉగ్రవాద చర్యల కన్నా ఏమాత్రం తక్కువ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 20 మంది ప్రాణాలను బలిగొన్న కర్నూలు బస్సు ప్రమాదం నిజానికి ప్రమాదం కాదని, అది ఒక తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్ల జరిగిన దారుణ మారణకాండ అని ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.కర్నూలు ప్రమాద ఘటన వివరాలను సజ్జనార్ పంచుకున్నారు. బి. శివ శంకర్ అనే బైకర్ మద్యం మత్తులో తన బైక్‌పై నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని తెలిపారు. తెల్లవారుజామున 2:24 గంటలకు ఓ పెట్రోల్ బంకులో బైక్‌లో ఇంధనం నింపుకున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో నమోదయ్యాయని, సరిగ్గా 2:39 గంటలకు ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు. అతని బాధ్యతారాహిత్యం క్షణాల్లో ఎన్నో కుటుంబాలను సర్వనాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు."మద్యం తాగి వాహనాలు నడిపేవారు ప్రతీ విషయంలోనూ టెర్రరిస్టులే. నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను. వారు ప్రాణాలను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తారు. ఇలాంటి చర్యలను ఎప్పటికీ సహించబోం," అని సజ్జనార్ స్పష్టం చేశారు.ఇకపై హైదరాబాద్‌లో డ్రంక్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సజ్జనార్ ప్రకటించారు. మద్యం మత్తులో పట్టుబడిన ప్రతి ఒక్కరూ చట్టం యొక్క పూర్తి పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. అమాయకుల జీవితాలను ప్రమాదంలో పడేసే వారి పట్ల ఎలాంటి కనికరం, మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పారు. డ్రంక్ డ్రైవింగ్‌ను ఒక పొరపాటుగా చూడటం సమాజం మానుకోవాలని, అది జీవితాలను నాశనం చేసే నేరమని, దానికి తగ్గ శిక్ష కచ్చితంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# గోవులను మతంతో ముడిపెట్టడం సరికాదు

**మొదటిపేజీ తరువాయి** – గోపరిరక్షణను చాలా రాష్ట్రాలు ప్రోత్సహిస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పలు రాష్ట్రాలు సబ్సిడీలు అందిస్తున్నాయని ఉద్ఘాటించారు. గోమాతను కొంతమంది ద్వేషిస్తారని.. ఇది ఏమాత్రం మంచిది కాదని చెప్పుకొచ్చారు.ఓ మతానికి ముడిపెట్టి గోమాతను అవమానించడం సరికాదని తెలిపారు కిషన్‌రెడ్డి.పట్టణ వీధుల్లో గోవులు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటున్నాయని.. వీటిని నివారించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. గోవుల సంఖ్య పెరుగుతోందని.. మనం వాటిని పరిరక్షించుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని గోసేవ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో గో విజ్ఞాన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

**గోవులతో సమాజానికి లాభాలు**

'ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన నాకు గోమాతపై ప్రత్యేకమైన గౌరవం, వాటి రక్షణపై అవగాహన ఉంది. అలాగే, గోవులతో సమాజానికి చేకూరే అపారమైన లాభాలు నాకు పూర్తిగా తెలుసు. పచ్చిక బయళ్లలో గోవులు స్వేచ్ఛగా తిరుగుతుంటే కలిగే ఆనందమే వేరు. ఆ దృశ్యం చూసి తరించిన వారికే ఆ అనుభూతి తెలుస్తోంది. గోవుల గొప్పతనం గురించి మన వేదాలు చెబుతూనే ఉన్నాయి. 'గావో విశ్వస్య మాతరః' అంటే 'ఆవులు విశ్వానికే తల్లి' అని అర్థం. ఈ సూక్తిని మనం నిజం చేసుకోవాల్సిన అవసరం



ఉంది. గోవులు కేవలం పాలను మాత్రమే కాకుండా, వాటి శ్వాస, ఉచ్ఛ్వాసల మధ్య గడిపే సమయం మనిషిలోని సగం ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు' అని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

**గోవుల స్వేచ్ఛకు ఇబ్బంది..**

'ఎప్పుడూ అధికారిక కార్యక్రమాలతో ప్రధాని మోదీ బిజీగా ఉంటారు. అయితే ప్రధాని తన నివాసంలో గోవులను పెంచుకుంటూ, వాటితో గడిపే సమయంతో మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలను దూరం చేసుకుంటున్నాన నాకు చెప్పారు. ఇది గోవుల ప్రాముఖ్యతకు ఒక మంచి ఉదాహరణ. దురదృష్టవశాత్తూ, వ్యవసాయ క్షేత్రాలు, భూకమతాలు తగ్గిపోవడంతో గోవుల స్వేచ్ఛకు ఇబ్బందులు వస్తున్నాయి. ఒకప్పుడు పచ్చిక బయళ్లలో గోవులు స్వేచ్ఛగా తిరిగేవి. ఇప్పుడు ఇరుకు స్థలంలో కట్టేస్తున్నారు. గోశాలల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. వాటికి కావాల్సినంత స్వేచ్ఛ, ఆనందం లేకుండా పోయింది' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**గోవుల నెయ్యిని ఉపయోగిస్తా..**

'గోవుల రక్షణ కేవలం గో పరిరక్షకుల బాధ్యత మాత్రమే కాదని.. సమాజం మొత్తం ఆ బాధ్యత తీసుకోవాలి. గోవుల ఉత్పత్తుల ప్రాధాన్యత గురించి చాలామందికి తెలియదు. నేను స్వయంగా గోవుల నెయ్యిని ఉపయోగిస్తాను. ఆశ్చర్యకరంగా, సౌదీ అరేబియా లాంటి దేశాలు కూడా మన గోవుల ఉత్పత్తులను వాడుతున్నాయి. అంతేకాకుండా, గోవుల వ్యర్థాలతో వ్యవసాయం చేయడం ద్వారా భూమి సారాన్ని పెంచుతున్నాయి. ఈ రోజు గో సేవ విభాగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అద్భుతమైన కార్యక్రమంలో, తల్లిదండ్రులను, వారి పిల్లలను భాగస్వామ్యం చేస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ఇది రాబోయే తరాలకు గో సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మన గోమాతకు ఇంతటి ప్రాధాన్యత ఉందని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాటిని రక్షించుకోవాలి' అని కిషన్‌రెడ్డి సూచించారు.

# సామాజిక న్యాయం బిఎస్పీ తోనే సాధ్యం !!

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి !!

## అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు




**నిర్మల్:అక్టోబర్ 26:తెలంగాణ సేన న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసి రిజర్వేషన్స్ 42% అమలుచేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా నిర్మల్ అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో మీడియాతో జగన్ మోహన్ మాట్లడుతూ... రిజర్వేషన్లు జనాభా ప్రతిపదికన పెంచే ప్రక్రియలో కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు.బిసిల అభివృద్ధిని, సంక్షేమం పట్ల నిర్లక్ష్యం సబబు కాదని అన్నారు.30 సంవత్సరాల కిందటనే మండల కమిషన్ ఏర్పాటు తర్వాత మండల కమిషన్ అమలు చేయండి లేదా ప్రధానమంత్రి కుర్చీ ఖాళీ చేయండి అని పోరాటం చేసి, అప్పటి పంచాయతీలు ఎన్నికల్లో బీసీలు లేకుంటే ఎలా! అని మాన్య శ్రీ కాన్షీరాం గారు ప్రశ్నించారని,బీసీల సమస్యే దేశ సమస్య అని మాన్యశ్రీ కాన్షీరాం గారు అన్నారని 48 రోజుల పాటు మాన్యశ్రీ కాన్షీరాం గారిపోరాట పలితంగా వార్డ్ మెంబర్ నుంచి ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మండల కమిషన్ ఏర్పాటు ద్వారా బీసీ సమాజానికి విద్యా ఉద్యోగ రంగాల్లో 27 శాతం రిజర్వేషన్ తీసుకురావడం జరిగిందని అన్నారు,నేటికీ కనీసం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాలలో జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు అమలు కావట్లేదని ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని అన్నారు,బీసిలకు నేటివరకు చట్ట సభలలో రిజర్వేషన్ లేకపోవడం దారుణం అని జగన్ మోహన్ అన్నారు.బిఎస్పీ పార్టీ ద్వారానే బహుజనులకు సమాజిక న్యాయం జరుగుతుందని అన్నారు,బిసిల 42 శాతం రిజర్వేషన్ల కోసం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం హైదరాబాద్ లో ఒకటి నవంబర్ తేదీన ఇందిరా పార్క్ వద్ద కలదని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.బీసీలంతా ఏకమై బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు లక్ష్మీ యాదవ్, కొత్తపల్లి రాజేశ్వర్,జోసప్ గంగారాం,కాటం ప్రభాకర్, మహిళ నాయకులు పూజా, మరియు శ్రీనివాస్, శ్రీవిద్య లు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ని బాధితులకు అప్పగించిన వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం

## సియిఐర్ టెక్నాలజీ సహాయంతో ఫోన్ స్వాధీనం




**వేములవాడ, అక్టోబర్ 26 (తెలంగాణ సేన) :** గత రెండు సంవత్సరాల క్రింద పోగొట్టుకున్న ఫోన్‌ని స్వాధీనం చేసుకొని తిరిగి బాధితులకు అప్పగించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు నంబర్‌ను పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది ఈ రోజున ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని అన్నారు.

# మరిపెడ మండల కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

## పత్తి క్వింటాకు 10,075 ధర నిర్ణయించాలి..!

## సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్



**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :** మరిపెడ మండల కేంద్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,సిపిఎం శాఖ కార్యదర్శి దొంతు సోమన్న అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో మధు మాట్లాడుతూ.. రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ కల్పించాలన్నారు, పత్తి దిగుమతులపై ఉన్న 11% శాతం సుంకం కొనసాగించాలన్నారు, క్వింటాకు పదివేల 75 రూపాయలు, అలాగే బోనస్ 475 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోవటానికి ధరల వ్యత్యాశ పథకం రూపొందించింది అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు, ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న, తాటికొండ అనంత చారి, శాఖ కార్యదర్శి దొంతు సోమన్న, టౌన్ నాయకులు బాణాల ఎల్లయ్య, దొంతు మమత, అల్వాల ఏకమ్మ,బాణాల రాజమ్మ, పాల్వాయి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బోరబండ చర్చి సందర్శన.

## మాగంటి సునీతకు మద్దతుగా ఓటు వేయాలని పిలుపు




**తెలంగాణ సేన :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచార భాగంగా బోరబండ సైడ్ త్రీ బేరాక చర్చిని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని క్రైస్తవ సోదర సోదరీమణులను కోరారు."కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో క్రైస్తవుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ, ప్రతి చర్చికి బట్టల పంపిణీ, చర్చిల బలోపేతం, మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి చర్యలతో కేసీఆర్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆ సమాజానికి అండగా నిలిచింది," అని ఆయన అన్నారు.అలాగే ఆయన మరింతగా పేర్కొంటూ – "కేసీఆర్ ప్రభుత్వంలో గురుకుల పాఠశాలల ద్వారా విద్యా అభివృద్ధి, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, ఆసరా వంటి పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందింది. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలి," అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ ని చర్చ్ పెద్దలు , డి. అమృతరావ్, చంద్రయ్య, ఘనంగా సత్కరించారు. ముఖ్యంగా చర్చి పెద్దలు వెంకటేష్, యోగేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర గోదావరి నదిలో దూకిన ఓ వృద్ధుడు

## వృద్ధుడి ప్రాణాలను కాపాడిన గంగ పుత్రుడు





**తెలంగాణ సేన అక్టోబర్ 26 ( బాసర ప్రతినిధి )** నిర్మల్ జిల్లా :- బాసర పవిత్రమైన పుణ్యక్షేత్రం గోదావరి నదిలో మరోసారి ఆత్మహత్య ప్రయత్నం చోటుచేసుకుంది. కుటుంబ సమస్యలతో వృద్ధుడు నదిలో దూకబోతుండగా, స్థానిక యువకుడు కర్రీ సాయిలు ధైర్యంగా ముందుకొచ్చి ప్రాణాలు కాపాడాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వృద్ధుడిని సురక్షితంగా తరలించారు. గజ ఈతగాళ్లను నియమించాలని భక్తులు అధికారులు కోరుతున్నారు.బాసరలోని పవిత్ర గోదావరి నది మళ్లీ ఆత్మహత్యలకు నిలయంగా మారుతోంది. కొద్ది నెలలుగా ప్రశాంతంగా ఉన్న గోదావరి తీరంలో శుక్రవారం మరోసారి దుర్ఘటన చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా దుబ్బగల్లికి చెందిన ఓ వృద్ధుడు కుటుంబ సమస్యలతో తీవ్ర ఆవేశంలో నదిలో దూకేందుకు ప్రయత్నించాడుఅయితే అదే సమయంలో అక్కడ ఉన్న స్థానిక యువకుడు కర్రీ సాయిలు ధైర్యంగా ముందుకు దూసుకెళ్లి వృద్ధుడిని ప్రాణాలతో రక్షించాడు. అనంతరం వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వృద్ధుడిని సురక్షితంగా తరలించారు.స్థానికులు సాయిలు ధైర్యసాహసానికి అభినందనలు తెలిపారు. గోదావరి వద్ద భక్తులు, సందర్శకుల రక్షణ కోసం గజ ఈతగాళ్లను శాశ్వతంగా నియమించాలని అధికారులను కోరుతున్నారు..

# రైతు నేస్తం - 2025 పురస్కారం అందుకున్న జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న



**మహబూబాబాద్, జిల్లా తెలంగాణ సేన అక్టోబర్.26 :** ఆదివారం రోజున స్వర్ణ భారతి ట్రస్ట్, ముచ్చింతల్, శంషాబాద్, హైదరాబాద్ నందు రైతు నేస్తం అవార్డ్ కార్యక్రమం లో భారత పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ , ఉద్యాన, అనుబంధల శాఖ మంత్రివర్యులు, తుమ్మల నాగేశ్వరరావు మరియు ఎడిటర్ రైతు నేస్తం , యండపల్లి వెంకటేశ్వరావు (పద్మశ్రీ అవార్డ్ గ్రహీత) గార్ల చేతుల మీదుగా అధికారి అందించిన సేవలకు గాను జిల్లా ఉద్యాన %ౚ% పట్టు పరిశ్రమ అధికారి, జినుగు మరియన్న మహబూబాబాద్ రైతు నేస్తం - 2025 పురస్కారాన్నీ అందుకన్నారు.రైతులకు సేవ, నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ పంట మార్పిడి ద్వారా ఉద్యాన పంటల విస్తరణ, రైతులు పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, రైతుల విజయ గాధలు మొదలైన విషయాలను తెలియజేస్తూ ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, పూలు, మల్బరీ, మునగ మొదలైన పంటల విస్తరణకు రైతులకు అవగాహన చేస్తూ, 30 (ముప్పై) వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ చేసినందుకు మరియు ఉద్యాన పంటలు కూడా 10 (పది) వేల ఎకరాల విస్తరణ చేసినందుకు వారి సేవలను గుర్తిస్తూ విస్తరణ విభాగంలో రైతు నేస్తం 2025 పురస్కారాన్నీ అందుకున్నా సందర్భంగా మహుబుబాబాద్ జిల్లా అధికారులు రైతులు ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

# కొమురవెల్లి సుధాకర్ గుప్తకు ఘన సన్మానం




**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శిశుమందిర్ ప్రాంగణంలో ఆదివారం సంచార జాతుల కళా ప్రదర్శన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వ్యాపారవేత్త కొమరవెల్లి సుధాకర్ మాట్లాడుతూ సంచార జాతుల కళా ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని రాష్ట్రంలో నలుమూలల నుండి కళాకారులను ఒకచోటకు తీసుకువచ్చి ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు అనంతరం, సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు ఆధ్వర్యంలో కొమరవెల్లి సుధాకర్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా నరేష్ బాబు మాట్లాడుతూ వ్యాపారంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న కొముురవెల్లి సుధాకర్ గుప్తా పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ కోటి పార్ధివదేహానికి నివాళులర్పించి కోటి అంతక్రియలలో పాల్గొని పాడే మోసిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రేడ్డి



**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన అక్టోబర్ 26 :** బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోత్ కోటి హైదరాబాద్ ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రామచంద్రపురం గ్రామానికి చేరుకొని బానోత్ కోటి పార్థివదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కోటి అంతక్రియలలో పాల్గొని పాడే మోసిన సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా గ్రామ మండల స్థాయి రాజకీయాలలో తనదైన ముద్ర వేశారని, బానోత్ కోటి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, తొట్టి కృష్ణ, లింగ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమేశ్వర ఆలయంలో భక్తుల సందడి









**వేములవాడ, అక్టోబర్ 26 (తెలంగాణ సేన) :** కార్తీక మాసం పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ని వేములవాడ శ్రీ భీమేశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ పవిత్ర మాసం విశిష్టతను దృష్టిలో ఉంచుకుని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్ని రకాల ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు.అనేక మంది భక్తులు కోడె మొక్కులను స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.శ్రీ భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఆలయ అధికారులు భారీ భక్త జనసమూహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు చేశారు.

# స్కై ఫౌండేషన్ నిర్వహించిన 287వ అన్నదాన కార్యక్రమము






**తెలంగాణ సేన :** హైదరాబాద్ మహానగరంలో దయనీయ స్థితులలో అనాథలు, నిరాశ్రయులు, మతి స్థిమితం లేని వాళ్ళు ఎందరో అభాగ్యులు నగరంలో రోడ్ల పక్కన ఫుట్ పాత్ల మీదనే జీవనం సాగిస్తున్నారు. ఈ అభాగ్యులందరికి ఆశ్రయం కలిపించి ఆహారం, వైద్యం, బట్టలు అందించి కుటీర పరిశ్రమలలో శిక్షణలో చేయూతను ఇస్తూ జీవనోపాధి కల్పించి వారి జీవితాలలో మంచి మార్పులకోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి. . ప్రభుత్వం మానవతా దృక్పధంతో అలోచించి సహకారం అందిస్తే కుటీర పరిశ్రమలు నెలకొల్పి ఈ అభాగ్యులందరికి సరికొత్త జీవితాన్ని అందించేవిధంగా ప్రణాళికలను రూపొందిస్తాము. నగరంలో వాహనంలో సంచరిస్తూ ఆకలితో రోడ్ల పక్కన ఉన్న అనాథలు, నిరాశ్రయులు, నిరుపేదలు, సంచారజాతులవారిని గుర్తించి 287వ అన్నదాన కార్యక్రమము నిర్వహించాము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు ఇఫ్రాన్, రేవంత్, లోకేష్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# త్వరలోనే మంచి రోజులు రానున్నాయి

## మాజీమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



**తెలంగాణ సేన :** ఆదివారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ లో గల హమాలీ బస్తీలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బొడ్రాయి పండుగను బస్తీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి మంత్రులు హరీష్ రావు లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. బొడ్రాయి పండుగ కు వచ్చిన హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ లకు హమాలీ బస్తీ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి డప్పు చప్పుళ్ళు, పోతురాజుల నృత్యాలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె టూర్ల లో మాత్రమే నిర్వహించే బొడ్రాయి పండుగ ను హమాలీ బస్తీలో ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఒక్క సనత్ నగర్ నియోజకవర్గంలోనే కాకుండా హైదరాబాద్ లో ఎక్కడ ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలిచే గొప్ప నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ లు హేమలత, టి.మహేశ్వరి, సునీత, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేషన్ రాజు, కొలన్ బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన పలువురు నాయకులు, బస్తీవాసులు సత్యనారాయణ, సుభాష్, యాదగిరి, రవి, కుషాల్, వెంకటేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వీఎంఆర్ కాపు సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజనాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**తెలంగాణ సేన :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఎచ్ఎంటీ శివాలయం దేవస్థానం వద్ద వీఎంఆర్ కాపు సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజనాలలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ తో కలిసి ముఖ్యతిధిగా పాల్గొనడం జరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్నికులాల వారు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో వనభోజనాలకు వెళ్ళడం సంప్రదాయంగా వస్తుందాన్నారు.ఈ కార్యక్రమంలో వీఎంఆర్ కాపు సేవ సమితి అధ్యక్షులు మూర్తి, కోటేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట కోటేశ్వర్ రావు, మల్లారెడ్డి, ఎం ఎస్ వాసు, వెంకట రాఘవ రావు, ఉపాధ్యక్షులు నాగకిషర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# చిట్కుల శివారెడ్డిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిట్కుల శివారెడ్డి ఇటీవల సీసీఐ కొనుగోలు కేంద్రాల ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా నియామకం అయిన సందర్భంగా ఆదివారం గజ్వేల్ లో చిట్కుల శివారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఏ ఏం సీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వ్యాపారులకి అనుసంధానంగా నియామకం అయిన చిట్కుల శివారెడ్డికి అభినందనలు తెలిపి రైతులకు అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, డైరెక్టర్ యాదగిరి, నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్,అజ్గర్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
సోమవారం 27 - 10 - 2025

## కోలుకున్న స్టాక్ మార్కెట్లుసెన్సెక్స్ దేశీయ స్టాక్





మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేకపడింది. మెటల్, జీఎస్టీ రేట్ల తగ్గింపుపై కౌన్సిల్ సమావేశం ప్రారంభం కావడం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. 408, నిఫ్టీ 135 పాయింట్ల లాభంముంబై, సెప్టెంబర్ 3: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేకపడింది. మెటల్, జీఎస్టీ రేట్ల తగ్గింపుపై కౌన్సిల్ సమావేశం ప్రారంభం కావడం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా ఒక దశలో 700 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 409.83 పాయింట్లు అందుకొని 80,567.71 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 135.45 పాయింట్లు అందుకొని 24,715.05 వద్ద స్థిరపడింది. మార్కెట్లో టాటా స్టీల్ 5.90 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసీ, ఎటర్నల్, ఎస్బీఐ, ట్రెంట్, టాటా మోటర్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, కొటక్ బ్యాంక్, ఎల్అండ్‌టీ, బీఈఎల్, మారుతి, రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, ఇన్ఫోసిస్, ఎన్‌టీపీసీ, హెచ్‌యూఎల్, టీసీఎస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అత్యధికంగా మెటల్ రంగ సూచీ 3.08 శాతం ఎగబాకింది. దీంతోపాటు కమోడిటీస్ 1.53 శాతం, హెల్త్‌కేర్ 1.20 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్, ఆర్థిక సేవలు, బ్యాంకింగ్, వాహన రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించింది. ఐటీ, టెక్నాలజీ రంగ షేర్లు నష్టపోయాయి

## మారుతి సరికొత్త 'విక్టోరిస్' కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..




దేశీయ మార్కెట్లోకి సరికొత్త విక్టోరిస్ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మధ్యస్థాయి ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను ప్రవేశపెట్టినట్టు కంపెనీ ఎండీ, సీఈవో హిసాచీ టకెచి తెలిపారు.న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..దేశీయ మార్కెట్లోకి సరికొత్త విక్టోరిస్ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మధ్యస్థాయి ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను ప్రవేశపెట్టినట్టు కంపెనీ ఎండీ, సీఈవో హిసాచీ టకెచి తెలిపారు. ప్రస్తుతం సంస్థ ఫ్రాంక్స్, బ్రెజ్జా, జిమ్నీ, గ్రాండ్ విటారా మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న విషయం తెలిసిందే. గడిచిన నాలుగేండ్ల కాలంలో కంపెనీ మొత్తం విక్రయాల్లో ఎస్‌యూవీ వాటా మూడింతలు పెరిగి 8.9 శాతం నుంచి 28 శాతానికి ఎగబాకిందన్నారు. ఈ నేపథ్యంలో ఎంట్రీ-ఎస్‌యూవీని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, హోండా ఎలివేట్‌లకు పోటీగా సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర సంస్థ వెల్లడించలేదు. అయినప్పటికీ ఈ కారును తీర్చిదిద్దడానికి రూ.1,240 కోట్ల మేర పెట్టుబడి పెటినట్టు ప్రకటించింది

## దక్షిణ మధ్య రైల్వే ఆదాయంలో రికార్డు దక్షిణ




మధ్య రైల్వే జోన్ ఈసారి కూడా మెరుగైన ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రూ.8,593 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసుకున్నది. దక్షిణ మధ్య రైల్వే జోన్ ఈసారి కూడా మెరుగైన ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రూ.8,593 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసుకున్నది. క్రితం ఏడాది ఇదే సమయంలో ఆర్జించిన దాంతో పోలిస్తే రూ.136 కోట్లు అదనంగా సమకూరినట్టు బుధవారం రైల్వే జోన్ అధికారులు వెల్లడించారు. ఇందులో సరుకు రవాణా ద్వారా అత్యధికంగా రూ.5,634 కోట్లు ఆదాయం నమోదైంది. గతేడాది కంటే ఈ సారి 6.7 శాతం అదనంగా సమకూరింది. అలాగే ప్రయాణికుల ద్వారా రూ.2500 కోట్లు ఆదాయం నమోదు కాగా, ఇతర మార్గాల ద్వారా రూ.459 కోట్లు ఆదాయం నమోదైనట్టు వారు ప్రకటించారు.ఇంకా చదవల్సిన వార్తలుహైదరాబాద్-ఆమ్‌స్టర్డమ్ మధ్య కేఎల్ఎం ఫ్లైట్‌హైదరాబాద్, సెప్టెంబర్ 3: హైదరాబాద్ నుంచి ఆమ్‌స్టర్డమ్ మధ్య డైరెక్ట్ విమాన సర్వీసును ప్రారంభించింది కేఎల్ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్. ఇప్పటికే బెంగళూరు, ఢిల్లీ, ముంబైల నుంచి నేరుగా విమాన సర్వీసును అందిస్తున్న సంస్థ..నాలుగో నగరంగా హైదరాబాద్ నిలిచిందని కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ అధికారి మార్టిన్ స్టీనెన్ తెలిపారు. ఫార్మా హబ్‌గా కొనసాగుతున్న హైదరాబాద్ నుంచి నేరుగా విమాన సర్వీసును ప్రారంభించడంతో ఇరు నగరాల మధ్య రాకపోకలు పెరగడంతోపాటు ఎగుమతులు కూడా పుంజుకోనున్నాయన్నారు. ప్రస్తుతం భారత్‌కు వారంలో 22 విమాన సర్వీసులు నడుపుతున్న సంస్థ..ఈ ఏడాది చివరినాటికి ఈ సంఖ్యను 27కి పెంచుకోనున్నట్టు ప్రకటించారు.

## కొటక్ మహీంద్రా ప్రాఫిట్ డౌన్




కొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,253 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. కొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంరెండో త్రైమాసకానికిగాను సంస్థ రూ.3,253 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.3,344 కోట్ల లాభంతో పోలిస్తే 3 శాతం పడిపోయింది.సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.15,900 కోట్ల నుంచి రూ.16,239 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లో వడ్డీల మీదనే రూ.13,649 కోట్లు ఆర్జించింది. అలాగే నికర వడ్డీ ఆదాయం రూ.7,311 కోట్లకు చేరుకోగా, నికర వడ్డీ మార్జిన్ 4.54 శాతంగా నమోదైంది. మరోవైపు, బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.49 శాతం నుంచి 1.39 శాతానికి దిగిరాగా, అలాగే నికర ఎన్‌పీఏ కూడా 0.43 శాతం నుంచి 0.32 శాతానికి తగ్గాయి.

## నవంబర్ 23 న జరిగే మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేయండి

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య**



**తెలంగాణ సేన :** హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియం లో నవంబర్ 23 న జరుగబోయే మాలల రణభేరి మహాసభ విజయవంతం కోసం మాలలను చైతన్యం చేయటం లో బాగంగా హైదరాబాద్ లోని మెట్టుగూడా డివిజన్ అధ్యక్షులు మాల మహానాడు నాయకులకు మేడి శివ కుమార్ గారి నాయకత్వంలో ఘనస్వాగతం పలికిన బస్తీవాసులు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య గారు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు గారు, అనంతరం బస్తీలో సికింద్రాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నేతల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాలకు చాలా అన్యాయం జరిగింది అన్నారు పోరాడితేనే హక్కులు సాధించుకోవచ్చని మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య కోరారు మాలలు ఐక్యంగా ఉండి ఎస్సీ వర్గీకరణ తో మాలలకు 5% కేటాయించి అన్యాయం చేసిన ప్రభుత్వం, రోస్టర్ పాయింట్ల కేటాయింపు తో 1% ఉన్న వారికంటే 5,% ఉన్న మాలలకు విద్యా,ఉద్యోగ అవకాశాలు తక్కువ వచ్చేలా సబ్ కమిటీ మంత్రులు కొందరు కుట్ర చేశారని, ఈ కుట్రలను తిప్పి కొట్టి మాలల న్యాయ బద్ధమైన హక్కుల సాధన కోసం నవంబర్ 23 న హైదరాబాద్ లో జరిగే మాలల రణభేరి మహాసభ కు మాలలంతా తరలిరావాలని చెన్నయ్య కోరారు, అనంతరం మెట్టు గూడా మాల మహానాడు నూతన కమినిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి జై కుమార్ సికింద్రాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నేతల రమేష్ సత్యనారాయణ, రామ్ చందర్ ,జక్కుల లింగం, రాజ్ కుమార్, రా%య%జేష్ , శ్రీనివాస్ ,లోకేష్, రాము ,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి



**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 365వ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున విషాదం చోటుచేసుకుంది.మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన దేవరశెట్టి కౌసల్య (80) అనే వృద్ధురాలిని గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పత్తి విక్రయించాలంటే స్లాట్ బుక్ చేసుకోవాల్సిందే

**మరిపెడ ఏవో వీరాసింగ్.**

**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నమోదు చేయాలని మరిపెడ ఏవో వీరాసింగ్ సూచించారు. డివిజన్ పరిధిలో 8వేల540 మంది రైతులు పత్తి పంటను 13,435 ఎకరాల్లో సాగు చేస్తున్నారు,రైతులు కాపాస్ కిసాన్ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోని స్లాట్ బుక్ చేసుకొని రైతులు పత్తిని విక్రయించాలని తెలిపారు.


## కారేగాం భజన బృందం యాత్రకు నాయకురాలు రమాదేవి సన్మానం





**ముధోల్:అక్టోబర్ 26:తెలంగాణ సేన న్యూస్ :** కార్తీక మాసంలో వచ్చే ప్రత్యేకమైన రోజు పాండవ పంచమిని పురస్కరించుకుని కారేగాంలో ప్రత్యక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారేగాంభజన బృందం సభ్యులు కాలినడకన అమ్మవారి సన్నిధి బాసర కు బయలు దేరారు. ఈ సందర్భంగా గన్నోర గ్రామ వద్ద బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు పడకండి రమాదేవి భజన బృందం భక్తులను కలిసి వారిని శాలువతో సన్మానించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగారెడ్డి, లక్ష్మణ్, సతీష్ అరెపల్లి, భోజారెడ్డి, గంగా భూషణ్, దత్తు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆ ఆపిల్ మోడల్స్ అన్నీ వింటేజ్ జాబితాలోకి..!




ప్రముఖ కంపెనీ ఆపిల్ త్వరలోనే ఐఫోన్ 17 సిరీస్‌ను లాంచ్ చేయనున్నది. ఈ క్రమంలో ఆపిల్ తన ఉత్పత్తుల లైఫ్ సైకిల్ కీలకమైన మార్పులు చేసింది. పలు పాత ఐఫోన్లు, ఐప్యాడ్లు, మ్యాక్‌లను 'వింటేజ్', ఆబ్సోలెట్' జాబితాలో చేర్చింది. పముఖ కంపెనీ ఆపిల్ త్వరలోనే ఐఫోన్ 17 సిరీస్‌ను లాంచ్ చేయనున్నది. ఈ క్రమంలో ఆపిల్ తన ఉత్పత్తుల లైఫ్ సైకిల్ కీలకమైన మార్పులు చేసింది. పలు పాత ఐఫోన్లు, ఐప్యాడ్లు, మ్యాక్‌లను 'వింటేజ్', ఆబ్సోలెట్' జాబితాలో చేర్చింది. ఆపిల్ ఈ విధానాన్ని చాలాకాలంగా అమలు చేస్తున్నది. ఈ పాలసీ ప్రకారం పాత డివైజెస్‌ను దశలవారీగా సేవల నుంచి తొలగిస్తూ.. యూజర్లు కొత్త మోడల్స్‌కు మారేలా కంపెనీ ప్రోత్సహిస్తుంది.యాపిల్ తాజా అప్‌డేట్ ప్రకారం.. ఐఫోన్ ఎక్స్ఎస్, ఐఫోన్ 8 ప్లస్ లను 'వెంటేజ్' జాబితాలో చేర్చింది. కంపెనీ ఐదు నుంచి ఏడు సంవత్సరాల కిందట డిస్‌కంటిన్యూ చేసిన డివైజ్‌లు వింటేజ్ లిస్ట్‌లోకి వెళ్తాయి. ఐఫోన్ ఎక్స్ఎస్ సెప్టెంబర్ 2018లో లాంచ్ అయ్యాక 2019లో ఆపేసింది. ఐదు సంవత్సరాల మార్క్‌ను దాటింది. పెద్ద వేరియంట్ అయిన ఐఫోన్ ఎక్స్ఎస్ మాక్స్‌ని ఇప్పటికే 2004 నవంబర్‌లో వింటేజ్ లిస్టులో చేర్చింది. ఐఫోన్ 8 ప్లస్, 2017లో విడుదలైన ఈ ఫోన్ ఇప్పుడు అదే జాబితాలోకి వెళ్లింది. వింటేజ్ కేటగిరిలో ఉన్న ఫోన్లకు అధికారిక ఆపిల్ సర్వీసెస్ సెంటర్లలో మరమ్మతులు చేస్తే మాత్రమే అయ్యేందుకు అవసరమైన పార్ట్స్ అందుబాటులో ఉన్నంత వరకు సేవలు లభిస్తాయి.ఐపాడ్5 సేవల తప్పించిన ఆపిల్..ఇక ఐపాడ్ 5ని ఆపిల్ ఇప్పుడు ఆబ్సోలెట్ జాబితాలో చేరింది. ఈ జాబితాలో ఉన్న డివైజ్‌లకు అధికారిక సేవలు, స్పేర్‌పార్ట్స్, రిపేర్ చేసే అవకాశం ఉండదు. అలాంటి వినియోగదారులు ఇక థర్డ్ పార్టీ రిపేర్ షాపులపైనే ఆధారపడాల్సి ఉంటుంది. అదే సమయంలో మ్యాక్ మిని (2018)ని సైతం ఇప్పటికే వింటేజ్ జాబితాలో ఉంది. తాజాగా ఆపిల్ విడుదల చేసిన లైఫ్‌సైకిల్ అప్‌డేట్ ప్రకారం.. ఏదైనా రిపేర్ వస్తే.. చేయించుకునేందుకు మొదట అధికారిక సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించాలి. పార్ట్స్ అందుబాటులో ఉన్నాయార్ఝూర్కండ్ లేదా? అని తెలుసుకోవాలని సూచించింది. అయితే, ప్రాంతాలను బట్టి విడిభాగాల లభ్యత మారే అవకాశం ఉంటుందని.. దాంతో రిపేర్లు కష్టతరంగా మారే అవకాశాలున్నాయి.ఆపిల్ పాలసీ ప్రకారం.. వింటేజ్ జాబితాలోఉన్న డివైజెస్ రెండేళ్లలో ఆబ్సోలెట్‌గా మారుతాయి. దాని అర్థం ఐఫోన్ ఎక్స్ఎస్‌లాంటి మోడల్స్‌కు భవిష్యత్తులో ఎలాంటి అధికారిక సపోర్ట్ ఉండదు. ఐఫోన్ ఎక్స్ఎస్, ఐఫోన్ 8 ప్లస్ వాడుతున్న యూజర్లు అంతా యథావిధిగా వాడుకోవచ్చు. కానీ, భవిష్యత్‌లో విడిభాగాలు దొరకడం కష్టంగా మారుతుంది. కానీ, మరమ్మతులు చేయడం కష్టం అవుతుంది. ఐపాడ్ 5 వినియోగదారులకు ఇక ఆపిల్ వైపు నుంచి ఎలాంటి సపోర్ట్ ఉండదు. మ్యాక్ మిని 2018 వాడుతున్న వారు ప్రతిసారి సర్వీస్ సపోర్ట్ కోరే ముందు సంబంధిత సెంటర్లలో అందుబాటులో పార్ట్స్ ఉన్నాయార్ఝూర్కండ్ లేదా? అనేది ముందుగా తెలుసుకోవాల్సి ఉంటుంది

## రూ.855 కోట్లతో 'రిలయన్స్‌ర్ఝూర్కండ్ ఏఐ వెంచర్'

**అందులో ఫేస్‌ర్ఝూర్కండ్‌బుక్‌ర్ఝూర్కండ్ వాటా 30 శాతం**

**రిలయన్స్-ఫేస్ ర్ఝూర్కండ్‌బుక్ జాయింట్ ఏఐ వెంచర్**

**అందులో రిలయన్స్‌ది 70 శాతం వాటా, ఫేస్‌ర్ఝూర్కండ్‌బుక్ ఓవర్సీస్‌ది 30 శాతం వాటా , రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడి**




ఇండియన్ బిలియనీర్‌ర్ఝూర్కండ్ ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్‌ర్ఝూర్కండ్ ఇప్పుడు కృత్రిమ మేధ సేవల (ఏఐ సర్వీసులు)పై దృష్టి కేంద్రీకరించింది. అందులో భాగంగా త్వరలో రిలయన్స్‌ర్ఝూర్కండ్ ఏఐ వెంచర్‌ర్ఝూర్కండ్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. రిలయన్స్‌ర్ఝూర్కండ్ ఎంటర్‌ర్ఝూర్కండ్ ప్రైజెస్, మెటాకు చెందిన అనుబంధ సంస్థ ఫేస్‌ర్ఝూర్కండ్‌బుక్‌ర్ఝూర్కండ్ ఓవర్సీస్?, ఐఎన్‌ర్ఝూర్కండ్‌సీ కలిసి ఈ జాయింట్‌ర్ఝూర్కండ్ వెంచర్‌ర్ఝూర్కండ్‌ను ప్రారంభించనున్నాయి. ఈ విషయాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌ర్ఝూర్కండ్ తన రెగ్యులేటరీ ఫైలింగ్?లో పేర్కొంది.రూ.855 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న ఈ జాయింట్ ఏఐ వెంచర్‌ర్ఝూర్కండ్‌లో- రిలయన్స్ ఎంటర్‌ర్ఝూర్కండ్ప్రైజెస్ వాటా 70 శాతం, మెటా అనుబంధ సంస్థ అయిన ఫేస్‌ర్ఝూర్కండ్ బుక్‌ర్ఝూర్కండ్ ఓవర్సీస్ ఇంక్ 30 శాతం వాటాను కలిగి ఉంటాయని రిలయన్స్ ఇండస్ట్రీస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్?లో తెలిపింది.రిలయన్స్ ఇండస్ట్రీస్‌ర్ఝూర్కండ్‌కు చెందిన అనుబంధ సంస్థ రిలయన్స్‌ర్ఝూర్కండ్ ఇంటెలిజెన్స్‌ర్ఝూర్కండ్ లిమిటెడ్?. ఇది 2025 అక్టోబర్‌ర్ఝూర్కండ్ 24న రిలయన్స్‌ర్ఝూర్కండ్ ఎంటర్‌ర్ఝూర్కండ్ ప్రైజ్‌ర్ఝూర్కండ్ ఇంటెలిజెన్స్‌ర్ఝూర్కండ్ లిమిటెడ్‌ర్ఝూర్కండ్ అనే కొత్త కంపెనీని ప్రారంభించింది. ఈ ఆర్‌ర్ఝూర్కండ్‌ఈఐఎల్‌ర్ఝూర్కండ్ అనేది ఎంటర్‌ర్ఝూర్కండ్ప్రైజ్‌ర్ఝూర్కండ్ ఏఐ సేవలను అభివృద్ధి చేస్తుంది. మార్కెట్ చేస్తుంది. పంపిణీ చేస్తుంది. అయితే ఈ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గానీ, నియంత్రణ సంస్థల నుంచి గానీ ఎలాంటి అనుమతులు అవసరం లేదని రిలయన్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.

**లక్ష్యం ఇదే!**

రిలయన్స్-ఫేస్‌ర్ఝూర్కండ్‌బుక్ జాయింట్ ఏఐ వెంచర్ ర్ఝూర్కండ్ ప్రధాన లక్ష్యం- భారత్‌ర్ఝూర్కండ్‌లోని వ్యాపారాల కోసం, అలాగే అంతర్జాతీయ మార్కెట్లో కోసం ఎంటర్‌ర్ఝూర్కండ్ప్రైజ్ స్థాయి ఏఐ సొల్యూషన్స్‌ర్ఝూర్కండ్ అభివృద్ధి చేయడం. మెటాకు చెందిన ఓపెన్?-సోర్స్‌ర్ఝూర్కండ్ లామా మోడల్స్ ఆధారంగా ఈ ఏఐ వెంచర్ పనిచేస్తుంది. సింపుల్?గా చెప్పాలంటే, మెటాకు చెందిన అధునాతన ఏఐ మోడళ్లను, రిలయన్స్‌ర్ఝూర్కండ్‌కు చెందిన డిజిటల్ మౌలిక సదుపాయాలతో కలిపి, వ్యాపారాల కోసం శక్తివంతమైన ఏఐ టూల్స్‌ర్ఝూర్కండ్‌ను అభివృద్ధి చేస్తారు. ప్రధానంగా సేల్స్?, మార్కెటింగ్?, ఐటీ, కస్టమర్ సర్వీస్?, ఫైనాన్స్ వంటి వ్యాపార విభాగాల కోసం కస్టమైజ్డ్ ఏఐ మోడల్స్‌ర్ఝూర్కండ్‌ను తయారు చేస్తారు.

**అందుబాటు ధరలోనే!**

సాధారణంగా ఎంటర్‌ర్ఝూర్కండ్ప్రైజ్ స్థాయి ఏఐ సాధనాలు చాలా కాస్ట్‌ర్ఝూర్కండ్‌లీగా ఉంటాయి. కానీ రిలయన్స్?, ఫేస్‌ర్ఝూర్కండ్‌బుక్‌ర్ఝూర్కండ్ - చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు సైతం ఉపయోగపడేలా అందుబాటు ధరలోనే తమ ఏఐ సెల్యూషన్స్‌ర్ఝూర్కండ్‌ను అందించాలని నిర్ణయించాయి.

**ప్రతి రంగంలోనూ రిలయన్స్ హవా!**

భారత్‌ర్ఝూర్కండ్‌లో అంబానీల వ్యాపార ప్రపంచం చాలా ప్రత్యేకమైనది అని చెప్పుకోవచ్చు. ముకేశ్ అంబానీ హయాంలో అయితే ఈ కంపెనీ విభిన్న రంగాల్లోకి విస్తరించింది. ముకేశ్ అంబానీ 'జియో' పేరుతో డిజిటల్ సర్వీసులు, టెలికమ్యునికేషన్ సేవలు ప్రారంభించారు. అలాగే రిటైల్?, ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, మీడియా, ఎంటర్‌ర్ఝూర్కండ్‌టైన్మెంట్?, ఫైనాన్షియనల్ సేవలు, మాన్యుఫాక్చురింగ్ అండ్ ఇన్‌ర్ఝూర్కండ్ఫ్రాస్ట్రెక్చర్‌ర్ఝూర్కండ్ వ్యాపారాల్లోనూ దూసుకుపోతున్నారు. ఇప్పుడు రిలయన్స్ ఇంటెలిజెన్స్?, యాడ్‌ర్ఝూర్కండ్‌వెర్బ్‌ర్ఝూర్కండ్ టెక్నాలజీస్?, స్కై ట్రాన్?, ఇండియావిన్ స్పోర్ట్స్‌ర్ఝూర్కండ్ లాంటి వాటిని కూడా నడిపిస్తున్నారు.